ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..

## విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 112 బుధవారం 14-5-2025

# ఇక పాక్‌కు నిద్రలేని రాత్రులే

- ఉగ్రవాదం అంటే క్షణాలలో ఖతం చేస్తాం - ప్రధాని మోదీ
- పాక్‌లో టెర్రరిస్ట్‌లు ఎక్కడ దాగి ఉన్నా, ఇళ్లలోనూ వెతికి, వేటాడి అంతం చేస్తాం : ప్రధాని
- ఆపరేషన్ సిందూర్ భారత కొత్త సాధారణ విధానం
- త్రివిధ దళాల సమన్వయం అద్భుతం అన్న మోదీ



అదంపూర్ - మన సోదరులు, కూతుళ్ల సింధూరాన్ని తుడిచేస్తే.. ఉగ్రవాదుల ఇళ్లల్లోకి దూరి మరీ చంపివేశామని, వారిని పెంచి పోషిస్తున్న దేశానికి వెన్నులో వణకు పుట్టించామన్నారు ప్రధాని మోదీ ., భారత సైన్యం ఎదురుగా నిలిచి పోరాడిందని అన్నారు. సైన్యం ఉగ్రవాదుల స్థావరాలను మట్టిలో కలిపేసిందన్నారు. ఉగ్రవాద స్థావరాలతో పాటు 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని, భారతదేశంలోని సామాన్యుల జోలికి వచ్చినవారికి వినాశనమేనని అన్నారు. మన డ్రోన్లు, క్షిపణులను తలచుకుంటే పాక్‌కు నిద్రపట్టదన్నారు.పాకిస్థాన్ ధ్వంసం చేశామని ఫేక్ ప్రచారం చేసుకుంటున్న ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను నేడు మోడీ సందర్శించారు. అక్కడి సైనికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత సైనికులను మోదీ అభినందించారు. అలాగే ఆపరేషన్ సింధూర్ గురించి ముచ్చటించారు. అనంతరం పాక్ డ్రోన్లను, మిస్సైల్స్ ను గాలిలోనే కుప్పకూల్చిన అక్కడ మోహరించి ఉన్న ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు మోదీ.



## పాక్ దుష్టబుద్ధి

- హతమైన ఉగ్రవాదులకు ఏకంగా రూ.14 కోట్లు నజరానా
- ఉగ్రవాదులకు పాక్ అండ గ్లోబల్ టెర్రరిస్ట్ మసూద్ అజార్‌కు భారీ నజరానా..
- రూ. 14 కోట్లు ప్రకటించిన దుష్ట పాకిస్థాన్ సర్కార్!

**ఇస్లామాబాద్ :** ఉగ్రవాదుల బడాదాన్‌కి మరచిపోలేని గుణపాఠం చెప్పింది మన ఆపరేషన్ సింధూర్. ఉగ్రసౌధం కళ్లముందే పేకమేడలా కూలిపోయింది. తట్టుకోలేక ఘొల్లుమని ఏడ్చాడు. అంతలోనే బాధా లేదు భయమూ లేదంటూ విర్రవీగాడు. ఫ్యామిలీ అంతా నేలకొరిగినా ఆ ఉగ్రముష్కరుడు మాత్రం వాగుతూనే ఉన్నాడు. ఉగ్రశిబిరాలు నేలమట్టమైనా విర్రవీగుతూనే ఉన్నాడు. అలాంటి ఉగ్రముష్కరుడికి దుష్ట పాకిస్థాన్ ప్రత్యేక నజరానా ప్రకటించింది. కరుడుగట్టిన అండర్‌గ్రౌండ్ ఉగ్రవాది మసూద్ అజార్‌కు 14 కోట్ల రూపాయలు ఇచ్చేందుకు పాకిస్తాన్ సర్కార్ సన్నద్ధమవుతోంది. ఆపరేషన్ సింధూర్‌లో మరణించిన ఉగ్రవాదుల కుటుంబాలందరికీ ఒక్కొక్కరికి రూ.1 కోటి ఆర్థిక సహాయం అందించనున్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. దీని కోసం షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం షహాద్ ప్యాకేజీని ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో జైషే మహ్మద్ చీఫ్ మసూద్

మిగతా 2లో



## వన్యప్రాణులకు తాగునీరు, ఆహారం అందించడంలో అశ్రద్ధ వద్దు: కొండా సురేఖ

**హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అలాగే వన్య ప్రాణులకు తాగునీరుఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని సూచించారు. ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంగళవారం రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్‌లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. అటవీ శాఖ తరఫున ఏం చర్యలు తీసుకుంటున్నదీ వైల్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా

మిగతా 2లో



## రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

- చివరి రోజు విధి నిర్వహణల అనంతరం సిజెఐ ఖన్నా వెల్లడి
- నేడు కొత్త సిజెఐగా గవాయ్ బాధ్యతలు

**న్యూఢిల్లీ :** పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. సిజెఐగా సంజీవ్ ఖన్నా పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యకలాపాలు ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖన్నా మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలో ఏదైనా చేయాలని అనుకొంటున్నట్లు చెప్పారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. కాగా హైకోర్టు

మిగతా 2లో

## కాటేసిన కల్తీ మద్యం.. 17 మంది మృతి



**అమృత్‌సర్ :** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఘోర విషాదం చోటు చేసుకుంది. కల్తీ మద్యం తాగి 17 మంది మృత్యువాత పడ్డారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. సోమవారం అమృత్‌సర్ జిల్లాలోని మజితా బ్లాక్‌లోని భంగాలీ కలాన్, పాటల్‌పురి, థారీవాల్, సంఘ, మరారి కలన్ గ్రామాలకు చెందిన కొంతమంది ప్రజలు కల్తీ మద్యం తాగిన కొద్దిసేపటికే అస్వస్థతకు గురయ్యారు. వారిని దగ్గరలోని అమృత్‌సర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 17 మంది చనిపోయారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న అమృత్‌సర్ డిప్యూటీ కమిషనర్ సాక్షి శాన్వే ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఈ

మిగతా 2లో



## రాష్ట్రంలో బీర్ల కొరత?

2

## ధాన్య రాశులపై రైతన్నల ఆత్మహత్యలు.. అందాల రాశుల వీక్షణంలో రేవంత్



**హైదరాబాద్ :** ఒకవైపు దేశం కోసం మనవాళ్లు యుద్ధం చేస్తుంటే.. మరోవైపు రైతులు తమ పంట అమ్ముకోవడానికి మరో యుద్ధం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ధాన్యం రాశులను గాలికి వదిలేసి అందాల రాసుల చుట్టూ సీఎం తిరుగుతున్నారు అని ఎద్దేవా చేశారు. రైతుల దగ్గర పంటను కొనడం లేదు.. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగకుండా జాప్యం చేస్తున్నారు.. రైతులకు 4 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి పడింది.. రైతు పెట్టుబడి సాయం అందించడంలో కూడా జాప్యం కొనసాగుతుందని హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రైతుల ధాన్యంలో తరుగు తీయమని

మిగతా 2లో

# ఇక పాక్‌కు నిద్రలేని రాత్రులే

ఈ చర్య ద్వారా, పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు. అనంతరం సైనికులనుద్దేశించి ప్రసంగిస్తూ, నేటి నుంచి పదేళ్ల తర్వాత భారత పరాక్రమం గుర్చి చర్చ వస్తే.. మీ అందరి గురించే చర్చించాల్సి ఉంటుందని, భవిష్యత్తు తరానికి మీరంతా సరికొత్త ప్రేరణగా నిలిచారని సైన్యాన్ని కొనియాడారు. ఈ వేదిక మీద నుంచి త్రివిధ దళాలు, బీఎస్ఎఫ్‌కు సెల్యూట్ చేస్తున్నానని, మీ పరాక్రమం కారణంగా ఆపరేషన్ సింధూర్ గురించి యావత్ ప్రపంచం చర్చించుకుంటోందన్నారు. ఈ ఆపరేషన్‌లో భారత సమాజం మొత్తం మీ వెంట నిలిచిందని, భారతీయులందరి మీకోసం ప్రార్థన చేశారన్నారు. భారతీయులందరికీ.. సైనిక బలగాలు, వారి కుటుంబాలపై కృతజ్ఞత ఉందన్నారు. భారతదేశం బుద్ధుడి నేల, అలాగే గురుగోవింద్ సింగ్ నేల కూడా అని వ్యాఖ్యానించారు. అణుబాంబు హెచ్చరికలను భారత సైన్యం చిత్తు చేసిందని, ఎక్కడైనా వినిపించేది ఒక్కటే భారత్ మాతాకి జై అని అన్నారు. మీరు చరిత్ర సృష్టించారు..మీ దర్శనం కోసం నేను వచ్చానని అన్నారు.

ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నానన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగుతోందని ఆయన తెలిపారు.మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోదీ తెలిపారు. మీరు గురిచూసిన కొట్టిన దెబ్బ శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు.

మన డ్రోన్లు, మిస్సైల్స్ పాక్ భూభాగంలోకి.. చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని తెలిపారు. ఇంకా చెప్పాలంటే.. పాక్ సైన్యానికి నిద్ర లేని పరిస్థితి సృష్టించామన్నారు. పాక్ భూభాగంలో ఏ స్థావరాన్ని అయినా గురి చూసి కొట్టగలమని నిరూపించామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మ విశ్వాసాన్ని కొత్త ప్రమాణాలు లిఖించిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఇక మన స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ ఎంతో ప్రయత్నించిందన్నారు. కానీ పాక్ విమానాలు, మిస్సైల్స్.. మన ముందు చిత్తైపోయాయన్నారు. భారత లక్ష్మణ రేఖ ఇప్పుడు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు. మళ్లీ దాడి చేస్తే భారత్ గట్టిగా జవాబిస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని..భారత్ వేర్వేరుగా చూడదని ఆయన కుండ బద్దలు కొట్టారు.

కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. ఇదంతా ప్రొఫెషనల్ సామర్థ్యంతోనే సాధ్యమైందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోదీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందని ప్రధాని మోదీ చెప్పారు. అన్నింటిని కనిపెట్టి ప్రజలకు ఎటువంటి ప్రమాదం కలుగకుండా పాక్ సైనికి శిబిరాలపైనా, విమాన బేస్ క్యాంప్ లపై దాడి చేశామని తెలిపారు మోదీ..

# పాక్ దుష్టబుద్ధి

అజార్ ఇంటిపై భారత్ సైన్యం దాడి చేసింది. బహావల్పూర్‌లో ఉన్న మసూద్ ఇల్లు నేలమట్టం అయ్యింది. ఈ ఘటనలో మసూద్‌తో సంబంధం ఉన్న 14 మంది అక్కడికక్కడే మరణించారు. ఈ కారణంగానే పాకిస్తాన్ ప్రభుత్వం షహీద్ ప్యాకేజీ నుండి మసూద్ కు రూ.14 కోట్లు ఇవ్వడానికి సిద్ధమవుతోంది.ఇదిలావుంటే, దాడి తర్వాత, మసూద్ అజార్ స్వయంగా ఒక ప్రకటన విడుదల చేశాడు. భారతదేశం చేసిన ఆపరేషన్ వల్ల తన అక్క, బావమరిది తోపాటు అతని పిల్లలు మరణించారని మసూద్ చెప్పాడు. దీని తరువాత, మసూద్ సోదరుడు రవూఫ్ మరణ వార్త కూడా బయటకు వచ్చింది. పాకిస్తాన్ మీడియా ప్రకారం, ఈ దాడిలో రవూఫ్ కూడా మరణించాడు. ఈ మరణాల వార్త విన్న తర్వాత మసూద్ చాలా కలత చెందాడు. మసూద్ ఒక లేఖ విడుదల చేశాడు. నేను ఇప్పుడు జీవించాలని అనుకోవటం లేదని. నేను కూడా ఇప్పుడు చనిపోవాలనుకుంటున్నాను అంటూ భావోద్వేగానికి లోనయ్యాడు. మసూద్ కుటుంబానికి చెందిన ఉగ్రవాదులందరినీ చంపారు. వారందరికీ మసూద్ సంరక్షకుడు. మసూద్ బావమరిది తన సొంత మదర్సాలో పిల్లలకు శిక్షణ ఇచ్చేవాడు. సోదరి కూడా మసూద్ ఇంట్లో నివసించేది. అదేవిధంగా, అతని సోదరుడు జైషేతో సంబంధం కలిగి ఉన్నాడు. కాందహార్ విమాన హైజాక్ కేసులో ప్రధాన సూత్రధారి కూడా. అంటే, ప్రకటించిన పరిహారం మొత్తం ప్రకారం, ప్రతి ఉగ్రవాదికి మసూద్‌కు రూ. 1 కోటి ఇవ్వడం జరుగుతుంది. అయితే, బహావల్‌పూర్‌లో చనిపోయిన వ్యక్తులకు సంబంధించిన డబ్బు ఎవరికి ఇస్తారన్న దానిపై పాకిస్తాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు.

మరోవైపు పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్‌లో మసూద్ అజార్ బహావల్ పూర్ స్థావరం పూర్తిగా నేలమట్టమైంది. ఉగ్రసంస్థ జైషే మహమ్మద్ హెడ్‌క్వార్టర్ ఇదే. బహావల్ పూర్ పాక్‌లో 12వ అతిపెద్ద నగరం.. ఇక్కడున్న జామియా మసీద్ సుభాన్ అల్లా కాంప్లెక్స్ నుంచి జైషే మహమ్మద్ టెర్రర్ ప్లాన్స్ వేస్తోంది. దాదాపు 18 ఎకరాల్లో ఉంది ఆ సంస్థ టెర్రర్ క్యాంప్ ఉంది. దాన్ని సమాధి చేయడంతో మసూద్ అజార్ రగిలిపోతున్నాడు. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పటి నుండి మసూద్ అజార్ అజ్ఞాతంలో ఉన్నాడు.

మసూద్ అజార్ మొదట్లో హర్కతుల్ ముజాహిద్దీన్ అనే ఉగ్రవాద సంస్థతో మొదలుపెట్టి.. 2000 సంవత్సరంలో జైష్-ఎ-మహ్మద్ అనే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. మసూద్ అజార్‌ని 1994లో భారత ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టింది. అతన్ని విడిపించేందుకు ఉగ్రవాదులు 1999లో భారత విమానాన్ని హైజాక్ చేశారు. దీంతో అతనితో పాటు మరో ఇద్దరిని భారత్ విడుదల చేయాల్సి వచ్చింది. ఇప్పుడు అతడ్ని మట్టుబెట్టేందుకు భారత్ ఆర్మీ దూకుడు మీదుంది.

ఆపరేషన్ సింధూర్ తర్వాత మసూద్ అజార్ పరిస్థితేంటన్నది ఎవరికీ తెలీట్లేదు. మసూర్ అజార్ ఇప్పుడెక్కడున్నాడు..? ఎప్పుడూ హై సెక్యూరిటీ కల్పించే పాకిస్థాన్ ప్రభుత్వమే అతనికి సెక్యూరిటీ కల్పించిందా..? లేక మరెక్కడైనా దాక్కున్నాడా అన్నది తెలియట్లేదు. అంతేకాదు ప్రతీకారం తప్పదన్న లేఖ అతనిదేనా.. లేకపోతే ఉగ్రగురువు పోవటంతో అతని తోకలెవరన్నా వదిలారా అన్న డౌట్ కూడా ఉత్పన్నమవుతోంది. మరోవైపు మసూద్ అజార్‌పై భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు కథ మిగిలే ఉందంటూ ఆయన కామెంట్స్ చర్చనీయాంశమయ్యాయి.

# సదుపాయాలు కల్పించండి.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి :** ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం మౌలాలి, నేరేడ్‌మెట్ డివిజన్‌లో అధికారులతో కలిసి పాదయాత్ర చేసి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధురానగర్‌లోని డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్‌లో ఓల్టేజ్, విద్యుత్ దీపాల సమస్యలు పరిష్కరించాలన్నారు. స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఏరియాలో పరికరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను పక్కకు జరిపి ఎత్తు పెంచాలన్నారు.



మారుతీనగర్‌లో ఆధునిక డ్రైనేజీ, సీసీరోడ్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వరద నీరు ప్రవహించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్, డీఈ మహేశ్, ఏఈ సృజన, జలమండలి డీజీఎం రాజు ఏఈ నవీన్, ఎలక్ట్రికల్ ఏఈ లక్ష్మి, స్ట్రీట్ లైట్స్ ఏఈ వెంకటేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, మల్కాజిగిరి సర్కిల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వెంకన్న, జీకే హనుమంత రావు, శివ కుమార్, మధుసూదన్ రెడ్డి, శ్రీను, శంకర్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, సుధీర్, రాజు, అవినాశ్, నవీన్, వినీత్, సందీప్, శోభ, మధుర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర, దేవరాజ్, సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మనోజ్, వినీత్, నాగభూషణం కిరీట్ రెడ్డి, అమీనుద్దీన్ సత్యనారాయణ, భాగ్యనంద్, ఉస్మాన్, శైలేందర్, మారుతి ప్రసాద్, సంతోష్ గుప్తా, దినేశ్, మహేశ్, రాజశేఖర్ రెడ్డి, వంశీ, నవాబు, నర్సింగరావు, ఈస్ట్ మారుతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శి మాధవాచారి, సాయికుమార్, కోటేశ్వరరావు నర్సింగ్ రావు ప్రసాద్, సయ్యద్, రామకృష్ణ, రెహమాన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడింగ్‌తో కోట్లు కొల్లగొడుతున్నారు..!

**- అధిక లాభాలు ఆశచూపి.. ముగ్గులోకి దించి.. - ఒక్కొక్కరు పలు బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్లు..**
**- అయినా బాధితులకు అనుమానం కల్గని వైనం.. - ఒక్కో ఘటనలో కోట్లు కొట్టేస్తున్న సైబర్‌నేరగాళ్లు**



**హైదరాబాద్:** సైబర్ నేరగాళ్లు ట్రేడింగ్ ఫ్రాడ్‌కు పాల్పడుతూ కోట్లు కొల్లగొడుతున్నారు. ఒక్క కమిషనరేట్ పరిధిలోనే రోజుకు కోటి, రెండు కోట్లు.. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా రూ.5 కోట్ల వరకు కేవలం ట్రేడింగ్‌కు సంబంధించి మోసాలకు పాల్పడుతున్నారు. అయితే మోసపోతున్నవారిలో బాగా చదువుకున్నవారే అధికంగా ఉండడం గమనార్హం. ఒక బ్రోకరేజ్ సంస్థ తరపున డీమాట్ ఖాతా తెరిచి, స్టాక్స్ ట్రేడింగ్ చేస్తున్నారంటే ఒకే ఖాతా నుంచి లావాదేవీలు జరగాలి. కానీ బాగా చదువుకున్న వాళ్లు కనీసం ఈ విషయాన్ని కూడా గుర్తు పట్టడం లేదు.సైబర్‌నేరగాళ్లు.. తమ సొంత యాప్‌లు, వెబ్‌సైట్లలో లాగిన్ ఐడీలు ఇచ్చి అందులో నుంచే స్టాక్స్ కొనిపిస్తున్నారు. ఆయా వెబ్‌సైట్లు, యాప్‌ల్లో నుం చి కాకుండా యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్ ల ద్వారా ఎప్పటికప్పుడు బ్యాంకు ఖాతాలను బాధితులకు పంపిస్తూ ఆయా ఖాతా ల్లో డబ్బులు డిపాజిట్ చేయాలని సూచన లు చేస్తున్నారు. ఇక్కడే బాధితులు ఎందుకు వివిధ ఖాతాలు ఇస్తున్నారని అనుమానించి ఆరా తీస్తే అది మోసమని తేలేది.. కానీ బాధితులు ఎవరు కూడా ఆ పని చేయకుం డా నిండా మునుగుతున్నారు. ఒక్క రోజులోనే రాచకొండ కమిషనరేట్ పరిధిలో ట్రే డింగ్‌కు సంబంధించి సుమారు 2కోట్ల వర కు సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయారు.

బాలాపూర్‌కు చెందిన ఒక రిటైర్డు సైంటి స్ట్ భార్య ఫోన్ నంబర్‌ను అవరిగఫిన్ ఎన్ఎన్ఎంఎస్116 అనే పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేశారు. దాని కి దివ్యశర్మ అనే పేరుతో అడ్మిన్‌గా ఉం టూ ట్రేడింగ్‌లో బాగా సంపాదించవచ్చంటూ సూచనలు చేశారు. బాధితుడు రూ.20వేలతో ట్రేడింగ్ ప్రారంభించడంతో మొదట లాభాలు చూపించారు. వారిపై నమ్మకం కుదరడంతో ఐపీఓలు తక్కువ ధరకు వస్తున్నాయని ఒక్కసారిగా ఇన్ఫోనేటివ్ సొల్యూషన్స్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్‌ను రూ.45లక్షలు వెచ్చించి 1,69,604 షేర్లు తీసుకున్నాడు. వాటిని కొని, అమ్మిన తరువాత రూ.46 లక్షల లాభాలు చూపించారు. తరువాత మరో కంపెనీ షేర్స్ కొనుగోలు చేశాడు. తన ఖాతాలో స్క్రీన్‌పై రూ.1.35 కోట్ల లాభం కన్పిస్తోంది. వాటిని విత్ డ్రా చేసుకోవాలంటే 20శాతం కమీషన్ చెల్లించాలనే షరతు విధించారు.

దానిని కూడా బాధితుడు చెల్లించాడు. మరోసారి 30 శాతం ఇన్‌కంట్యాక్స్ చెల్లించాలంటూ సూచనలు చేయడంతో అందు లో సగం వరకు చెల్లించాడు.

అయినా డబ్బులు విత్‌డ్రా చేసుకునే వీలు లేకుం డా పోయింది. ఇలా రూ. 62,02,180 పెట్టుబడి పెట్టి మోసపోయాడు. అయితే ఇవన్నీ 28 లావాదేవీల్లో 28 బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్‌చేయడం గమనార్హం. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన వ్యాపారి కే109 బ్లింక్స్ వెల్త్ గైడెన్స్ వాట్సాప్ గ్రూప్‌లో చేరాడు. ఆ తరువాత అదే పేరుతో ఉన్న ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని స్టాక్స్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టాడు. మొదట తక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టినప్పుడు లాభాలు చూపించారు.

30 శాతం డిస్కౌంట్‌లో షేర్స్ వస్తున్నాయంటూ నమ్మిస్తూ దఫ దఫాలుగా రూ. 55.25 లక్షలు పెట్టుబడి పెట్టించగా..రూ.2 లక్షలు లాభం ఇచ్చి మిగతా రూ. 53లక్షలు కొట్టేశారు. ఇం దులో 12 బ్యాంకు ఖాతాల్లో ఆ డబ్బు ను డిపాజిట్ చేయించారు.

ప్రైవేట్ ఉద్యోగం చేసే సరూర్‌నగర్‌కు చెందిన బాధితుడి వాట్సాప్‌కు హెచ్ఎస్‌బీసీ ట్రేడింగ్ ఏజెన్సీ పేరుతో వచ్చిన మెసేజ్‌కు స్పందించాడు. హెచ్ఎస్‌బీసీ పేరున్న సంస్థగా భావించి ఆ గ్రూప్‌లో చెప్పే విషయాలు వింటూ నేరగాళ్లు చూపించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ట్రేడింగ్ మొదలు పెట్టాడు. దఫ దఫాలుగా రూ.20.72 లక్షలు 13 బ్యాం కు ఖాతాల్లో వెచ్చించి మోసపోయాడు.

# రాష్ట్రంలో బీర్ల కొరత?

**హైదరాబాద్ :** వేసవి నేపథ్యంలో రాష్ట్రంలో బీర్ల కొరత ఏర్పడింది. అందులో ముఖ్యంగా కింగ్‌పిషర్ బీర్లకొరత ఏర్పడడంతో ఇతర రాష్ట్రాల నుంచి ఈ బీర్లను తెప్పించడానికి ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ప్రస్తుతం పలు మద్యం షాపుల్లో కింగ్‌పిషర్ బీర్లు నోస్టాక్ అని దర్శనమిస్తున్నాయి. మాములుగా వేసవికి ముందే బీర్లకు సంబంధించి బఫర్ స్టాక్‌ను ఎక్సైజ్ శాఖ సిద్ధం చేసుకుంటుంది. రాష్ట్రంలోని 17 మద్యం డిపోల్లో వాటి సామర్థ్యాన్ని బట్టి కనీసం రెండు లక్షల బీర్లకు తక్కువ లేకుండా 25 నుంచి 30 లక్షల బీర్లను బఫర్ స్టాక్ సిద్ధంగా ఉంచుకుంటుంది. అయితే డిమాండ్‌ను బట్టి అబ్కారీ శాఖ అధికారులు మద్యం షాపులకు బీర్లను సరఫరా చేస్తుంటారు. అయితే, ఇందులో కింగ్‌పిషర్ బీర్లనే ఎక్కువ కావాలని మద్యం, బార్, పబ్ యజమానులు ఇండెంట్ పంపిస్తుండడంతో బ్రేవరేజేస్ కార్పొరేషన్ మాత్రం ఆచితూచి వాటిని ఆయా షాపులకు పంపిణీ చేస్తోంది. మాములు రోజుల్లో ప్రతిరోజు 20 లక్షలకు పైగా బీర్లు అమ్ముడుపోతుండగా, వేసవికాలంలో మాత్రం 30 నుంచి 40 లక్షల బీర్లు ప్రతిరోజు అమ్ముడవుతుంటాయని ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో 46.46 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరగ్గా, సుమారుగా రూ.944.54 కోట్ల ఆదాయం అబ్కారీ శాఖకు వచ్చింది. దీంతోపాటు మే నెలలో (ఈ నెల 12వ తేదీ వరకు) సుమారుగా 20 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరగ్గా సుమారుగా రూ.485 కోట్ల ఆదాయం వచ్చిందని అబ్కారీ శాఖ అధికారులు తెలిపారు. ఇక ఏప్రిల్ నెలలో 31.17 లక్షల కేసుల మద్యం విక్రయాలు జరగ్గా, రూ.2,327.79 కోట్ల ఆదాయం ఈ శాఖకు వచ్చింది.%తేడాది ఏప్రిల్ నెలలో 50.14 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరగ్గా రూ.902.28 కోట్ల ఆదాయం అబ్కారీ శాఖకు వచ్చింది. దీంతోపాటు 30.6 లక్షల మద్యం కేసుల విక్రయం ద్వారా రూ.2,302.98 కోట్ల ఆదాయం ఆ శాఖకు సమకూరింది. ఇక గతేడాది మే నెలలో 49.19 లక్షల కేసుల బీర్లను విక్రయం ద్వారా రూ.873.87 కోట్ల ఆదాయం రాగా, 34.16 లక్షల మద్య కేసుల విక్రయం ద్వారా రూ.2,548.87 కోట్ల ఆదాయం వచ్చిందని ఆ శాఖ గణాంకాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో డిమాండ్‌కు తగ్గట్టుగా బీర్లు దొరక్కపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలను ఎక్సైజ్ శాఖ అన్వేషిస్తోంది. అయితే బ్రీవరీలకు మూడో షిఫ్ట్‌కు అనుమతి ఇచ్చి ఉత్పత్తిని పెంచడం లేదా డిమాండ్ అధికంగా ఉండే బ్రాండ్లను కర్ణాటక, గోవా, తమిళనాడు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం లాంటి చర్యలను ఎక్సైజ్ శాఖ చేపడుతోంది.

బీరు ప్రియులు ఎక్కువగా ఇష్టపడే బ్రాండ్‌లలో ప్రధానంగా బడ్‌వైజర్, నాక్‌ఔట్, రాయల్ ఛాలెంజ్, కింగ్‌ఫిషర్, కార్ల్‌స్బెర్గ్, హైవార్డ్, టుబర్గ్, కరోనా తదితర రకాలు ఎక్కువ అమ్ముడు పోతుంటాయి. రాష్ట్రంలో ఆరు బ్రీవరీ కంపెనీలు ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు రెండు లక్షలు మేర బీర్లు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంది.%ప్రతి సంవత్సరం బీర్ల విక్రయింలో గ్రేటర్ హైదరాబాద్‌లోని షాపులే ముందంజలో ఉన్నాయి. 2018, 19 ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 498.69 లక్షల కేసుల బీర్లు అమ్ముడవ్వగా, 2019, 20 సంవత్సరంలో 492.26 లక్షల కేసులు, 2020, 21 సంవత్సరంలో 273.28 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. 2021-,22 సంవత్సరం ఒక్క ఏప్రిల్ నెలలో బీర్లు 26,12,694 కేసులు అమ్ముడుపోయాయని ఎక్సైజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2022-,23 సంవత్సరం జనవరి టు మార్చి నెల మధ్య 1,01,03,633 బీరు కేసులు అమ్ముడు కాగా, ఇక, ఏప్రిల్ టు జూన్ నెలలో 1,54,76,602 బీరు కేసులు, జూలై టు సెప్టెంబర్‌ల మధ్య 99,03,949 కేసులు, అక్టోబర్ టు డిసెంబర్ నెలాఖరు నాటికి 1,03,45,925 బీరు కేసులు అమ్ముడయ్యాయి.

# రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు కనుగొనడంపై మీడియా ప్రతినిధులు అడిగిన ఒక ప్రశ్నకు సిన్హా సమాధానమిస్తూ. న్యాయవ్యవస్థ ఆలోచన నిర్ణయాత్మకం, న్యాయనిర్ణేతగా ఉండాలని అన్నారు. 'మేము ప్లస్, మైనస్‌లు అన్నీ పరిశీలిస్తాం.ఆ తర్వాత హేతుబద్ధంగా అన్ని అంశాలను ఆలోచిస్తాం. అవన్నీ సరయిన నిర్ణయం తీసుకోవడానికి తోడ్పడతాయి' అని అన్నారు. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా 2024 ఏప్రిల్ 11న బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి హెచ్‌ఆర్ ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయినఖన్నా తదుపరి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 19న సుప్రీంకోర్టు జడ్జిగా, నవంబర్ 11న సిజెఐగా బాధ్యతలు చేపట్టారు.

**నేడు కొత్త సిజెఐగా గవాయ్ ప్రమాణం**

కాగా భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ బుధవారం(14న) బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నూతన సిజెఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీపరంగా తన తర్వాతి స్థానంలో ఉన్న గవాయ్ పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి ఖన్నా గతంలో సిఫార్సు చేయగా కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలుకు పైగా సిజెఐ పదవిలో కొనసాగనున్న గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు.

# వన్యప్రాణులకు తాగునీరు, ఆహారం అందించడంలో అశ్రద్ధ వద్దు: కొండా సురేఖ

అని మంత్రి సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇందుకు అధికారులు సమాధానం ఇస్తూ అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి వివరించారు. నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నామని తెలిపారు. నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సురేఖ సూచించారు. ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు(%టశీశీ%), పండ్లు దోసకాయ, పుచ్చకాయ వంటివి వాటికి ఆహారం అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో పీసీసీఎఫ్ డాక్టర్.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేసిన కల్తీ మద్యం.. 17 మంది మృతి

సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మజితా బ్లాక్‌లో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుందన్నారు. ఆదివారంనాడు రాత్రి తమకు సమాచరం వచ్చిందని, ద్యం తాగి 5 గ్రామాలకు చెందిన ప్రజలు అస్వస్థతకు గురైనట్లు తెలిసిందన్నారు. వెంటనే వైద్య బృందాలను గ్రామాలకు పంపి, చికిత్సకు ఉపక్రమించామన్నారు. మెడికల్ టీమ్స్ బాధిత గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఆరోగ్యం గురించి విచారిస్తున్నాయని తెలిపారు. అనారోగ్య లక్షణాలు ఉన్నా లేకపోయినా.. మద్యం తాగిన వారిని ఆస్పత్రికి తీసుకెళుతున్నట్లు వివరించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందిస్తోందన్నారు.

పరిస్థితి విషమంగా ఉన్న ఆరుగురిని రక్షించడానికి డాక్టర్లు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నట్లు ఆమె తెలిపారు. మద్యం తాగి 17 మంది చనిపోయిన ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించింది. ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమన్నారు. అమాయకుల ప్రాణాలను బలిపెట్టిన వారిని చట్ట పరిధిలో కఠినంగా శిక్షిస్తామని ఆయన 'ఎక్స్' ద్వారా స్పష్టం చేశారు. మరోవైపు కల్తీ మద్యం ఘటన నేపథ్యంలో ఆప్ ప్రభుత్వంపై విపక్షాలు విరుచుకుపడ్డాయి. లిక్కర్ మాఫియాను నియంత్రించడంలో మాన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించాయి. కల్తీ మద్యం తయారీదారులు భారీ ఎత్తున మిథనాల్ ఆర్డర్ చేసినట్లు విచారణ తేలిందని పోలీసులు వెల్లడించారు. పలువురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# ధాన్య రాశులపై రైతన్నల ఆత్మహత్యలు.. అందాల రాశుల వీక్షణంలో రేవంత్

సీఎం అసెంబ్లీ సాక్షిగా చెప్పారని హరీశ్ రావు గుర్తు చేశారు. కానీ, క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఓ రైతు ఆత్మహత్యయత్నం చేసుకున్నారు.. నిన్న మహబూబాబాద్ జిల్లాల్లో కిషన్ అనే రైతు చనిపోయారు.. ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులు ఎండ దెబ్బతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి సహజ మరణాలు కావు.. ప్రభుత్వం చేసిన హత్యలు అంటూ మండిపడ్డారు. ప్రభుత్వం ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సీఎం సెక్రటేరియట్ ముఖం చూడట్లేదు.. ఉంటే జూబ్లీహిల్స్ పాలస్ లో.. లేకుంటే కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వెళ్లి అందాల పోటీలపై రివ్యూ చేస్తున్నారు.. ఈ సీఎంకు అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద ఎందుకు లేదు అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

బుధవారం 14 మే 2025

# 20 తేదీన జరిగే దేశవ్యాప్తసమ్మె కోసం శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతి





**శేరిలింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 13**13.5.2025.. తేదీన దేశవ్యాప్త సమ్మె మే 20వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ సంఘం దేశంలో ఎన్నో పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్ట లను 29 చట్టాలను తీసేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకువస్తూ 74 లక్షల కోట్ల మంది మనోభావాలను దెబ్బతీస్తూ విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కార్పొరేట్ సంస్థల మీద ఉన్న ప్రేమ కార్మికుల మీద లేదని బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈరోజు పని గంటలు పెంచుతూ ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా అధిక ధరలు విపరీతంగా పెంచుతూ కార్మికులకు పర్మనెంట్ అనేది లేకుండా ఈఎస్ఐపీఎఫ్లు సక్రమంగా అమలు చేయకుండా ఇవన్నీటిపై మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులకు సబ్బులు నూనెలు చీపురుకట్టలు కనీస సౌకర్యాలు కల్పించాలని కార్మికులకు క్యాజువల్ సెలవులు వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం మండల కార్యదర్శి టి రామకృష్ణ ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నాయకులు చందు యాదవ్ ,ఏఐటీయూసీ శేర్లింగంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు రాములు మున్సిపల్ సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొమ్ము పరమేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఆల్విన్ కాలనీ డివిజన్ లో సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.



**శేర్లింగంపల్లి ఈరోజు తెలంగాణ. మే 13**రాత్రి కురిసిన భారీ వర్షానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి, ఎన్టీఆర్ నగర్ ఉషముళ్ళపూడి రోడ్డు లో పలుచోట్ల వరదనీరు రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో వరదనీటిని క్లియర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నుండి రోడ్లపై ప్రవహిస్తున్న వరదనీరుని వెంటనే సిబ్బందితో తొలగించడం జరిగిందని అన్నారు.ప్రదానరహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరిగిందన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు, కార్యాలయంకు సంప్రదించాలని తెలియచేశారు, అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలన్నారు. కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి సిబ్బంది, ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన జవాన్ మురళి కుటుంబానికి బాలకృష్ణ భారీ విరాళం..



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 13** పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మన దేశంలో చోటు చేసుకుంటున్న సంఘటనలను గత కొద్దిరోజులుగా మనం చూస్తూనే ఉన్నాం. భారత్ పాకిస్థాన్ కి ముచ్చమటలు పట్టించిన ఘటన యావత్తు ప్రపంచం మొత్తం చూసింది.భారత్ కి ఇంత బలం ఉందా, ఇంత టెక్నాలజీ ఉందా, చైనా, అమెరికా నుండి ఎగుమతి చేయబడిన మిస్సైల్స్ ని మన సైనికులు గాల్లో దీపావళి టపాకాయలు లాగా పేల్చేస్తుండడాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. చివరికి పాకిస్తాన్ అణుబాంబులు నిల్వ చేసిన స్థావరాన్ని గుర్తించి, అక్కడికి బ్రహ్మోస్ మిస్సైల్ వదలబోతున్న సమయం లో పాకిస్తాన్ కాళ్ళ భేరానికి వచ్చి, అమెరికా ని బ్రతిమిలాడి, ఇండియా తో మాట్లాడించి సీజ్ ఫైర్ చేశారు. నేడు ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఆ చర్చల సంగతి నేడు రాత్రి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రెస్ మీట్ ని ఏర్పాటు చేసి చెప్పనున్నాడు.ఇదంతా పక్కన పెడితే మన భారత జవాన్స్ కి ఎన్ని సార్లు సెల్యూట్ చేసిన తక్కువే, వాళ్ళు లేకపోతే ఈరోజు సగం దేశం లేచిపోయేది, ఎంతో మంది అమాయకుల ప్రాణాలు పొయ్యేవి. అలాంటివి ఏమి జరగకుండా, 24 గంటలు సరిహద్దుల్లో పోరాడుతూ పలువురు జవాన్లు ప్రాణాలను విడిచారు. వారిలో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్ కూడా ఉన్నాడు. పట్టుమని 23 ఏళ్ళ వయస్సు కూడా లేని ఈ కుర్రాడు, ఆర్మీ ట్రైనింగ్ తీసుకున్న అతి తక్కువ సమయంలోనే విధుల్లోకి అడుగుపెట్టాడు. మొదటి ఆపరేషన్ లోనే పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెడుతూ, తన ప్రాణాలను కూడా కోల్పోయాడు. ఇంత చిన్న వయస్సులో దేశం కోసం ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్ ని చూస్తే ఎలాంటి వాడికైనా కన్నీళ్లు రాక తప్పదు. నిన్న మురళీ నాయక్ అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్, హోమ్ మినిస్టర్ అనిత తదితరులు పాల్గొని కన్నీటితో నివాళి అర్పించారు.ప్రభుత్వం తరుపున 50 లక్షల రూపాయిల ఆర్థిక సాయం, 5 ఎకరాల భూమి, ఇల్లు కట్టుకోవడానికి 300 గజాల స్థలం తో పాటు, మురళీ నాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఆఫర్ చేశారు. వీటితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దాదాపుగా పాతిక లక్షల రూపాయిల విరాళం కూడా అందించాడు. భవిష్యత్తులో ఏ చిన్న కష్టమొచ్చినా మా మూడు పార్టీలు కూటమికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చాడు పవన్ కళ్యాణ్. ఇక నందమూరి బాలకృష్ణ కూడా మురళీ నాయక్ కి తన గొప్ప మనసుని చాటుతూ విరాళం అందించాడు. హిందూపూర్ ఎమ్మెల్యే గా తాను తీసుకుంటున్న జీతాన్ని మురళీ నాయక్ కుటుంబానికి ఇస్తానని చెప్పుకొచ్చాడు. అయితే ఇది కేవలం ఒక్క నెల జీతమా?, లేకపోతే ప్రతీ నెల తనకు వచ్చే జీతాన్ని దానం చేస్తున్నాడా అనేది తెలియాల్సి ఉంది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులపై చర్చ... ఆర్టీసీ ఎండి సజ్జనర్ కు కీలక బాధ్యతలు...



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 13** ఆయనను తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా లేదా అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా నియమించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి,కఠిన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉన్న అధికారులను కీలక పదవుల్లో నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సజ్జనార్ నియామకం దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఈ విషయంపై మరో రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.సజ్జనార్ గతంలో ఆర్టీసీ ఎండీగా సమర్థవంతంగా వ్యవహరించిన నేపథ్యం, ఆయనపై ప్రభుత్వం నమ్మకం ఉంచినట్టు సమాచారం. ఈ నియామకం రాష్ట్ర భద్రత, ఇంటెలిజెన్స్ వ్యవస్థలో కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మాదాపూర్ గ్రామంలో గాలి, వాన పిడుగుపాటు..



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 13** గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలో ఉరుములు మెరుపులతో గాలి వాన బీభత్సం. పలు చెట్లు నేల కులాయి మాదాపూర్ గ్రామంలో మామిడి తోటలు చాలా ఉన్నాయి. భారీ గాలి బీభత్సం, సృష్టించడంతో పలు మామిడికాయలు నేలకు రాలాయి. దీంతో మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఇండ్ల సమీపంలో జెల్లా పోచమల్లు అనే ఇంటి వద్ద గల వేప చెట్టుపై పిడుగు పడింది. ఈ పిడుగుపాటుతో ఆ కాలనీవాసులను ఉక్కిరిబిక్కిరి చేసింది. చెట్టు వద్ద ఎవరు లేకపోవడం వల్ల ప్రాణాపాయ స్థితి తప్పింది..

# పేదలకు వెంటనే డబల్ బెడ్ రూములు ఇవ్వాలని సిపిఐ రామకృష్ణ





**శేర్లింగంపల్లి ఈరోజు తెలంగాణ మే 13** మియాపూర్ ప్రాంతం హైటెక్ సిటీ కి కొత్తపేట దూరంలో ఉంది. మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాలకులు వెంటనే స్పందించి మౌలిక వసతులును కల్పించాలని సిపిఐ రామకృష్ణ అన్నారు మియాపూర్ శాఖ ఐదవ మహాసభ అల్విన్ కాలనీలో నిర్వహించడం జరిగింది ఐదో మహాసభ సందర్భంగా ముఖ్య అతిథులుగా శేర్లింగంపల్లి నియోజకవర్గం సెక్రటరీ రామకృష్ణ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా బాధ్యులు కే చందు యాదవ్ పాల్గొని నూతన శాఖను ఏర్పాటు చేయడం జరిగింది మియాపూర్ శాఖ కార్యదర్శిగా కొమ్ము పరమేష్ సహాయ కార్యదర్శిగా మల్లయ్యను ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అని శేర్లింగంపల్లి మండల కార్యదర్శి టి రామకృష్ణ ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు తుపాక రాములు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# పాలెగాళ్లకు వ్యతిరేకంగా సాగే పోరాటమే తిరుపతి గంగ జాతర


### నాటి గంగమ్మ పోరాట స్ఫూర్తితో నేటి పాలకవర్గాలపై ప్రజలు తిరుగుబాటు చేయాలి సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**తిరుపతి. ఈరోజు తెలంగాణ. మే 13** తరతరాలుగా పేదల అణిచివేత్తలు భాగంగా పాలయగాళ్లకు వ్యతిరేకంగా సాగే పోరాట మే తిరుపతి గంగ జాతర అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అభివర్ణించారు. ఏవైఎఫ్ జాతీయ మహాసభల ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం తిరుపతికి వచ్చిన సందర్భంగా తిరుపతిలో జరుగుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రజలకు ఇష్టమైన గంగ జాతరను తిరుపతి చిన గంగమ్మ గుడి ని సందర్శించారు . ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ గారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తిరుపతి జాతర అత్యంత వైభవంగా ప్రజలంతా కులమతాలకతీతంగా జరుపుకునే పండుగ అని అన్నారు పేదలంతా భక్తి భావాలతో చూస్తున్నారు కానీ దీని చరిత్ర పాలకవర్గాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా గంగ జాతరను చూడాలని ఆయన అన్నారు పేదవాళ్లందరూ స్వేచ్ఛ కావాలంటే వారికి ఉన్న కోపాన్ని తీర్చుకోవడానికి గంగ జాతర సందర్భంగా ఆడవాళ్లు మగ వేషాలు వేసుకుని మగవాళ్లు ఆడవేషం వేసుకొని తిరుపతి వీధుల్లో వివిధ రకాల వేషధారణలతో బూతులు తిట్టుకుంటూ ఆనందాన్ని పొందేవారు ఈ జాతరలో లక్షలాదిమంది పాల్గొన్న వేషధారణలో ఉన్న వారు ఎన్ని బూతులు తిట్టినా మహిళలు గాని పురుషులు గాని కోపగించుకోకుండా సహజంగా దాన్ని తీసుకోవడం అంటే ఎంతో ప్రాధాన్యత గంగ జాతరకు ఉందని ఆయన గుర్తు చేశారు. 40 ఏళ్ల క్రితం ఆడవేషం వేసుకున్న ఒక వ్యక్తి నారాయణ గారినీ బండి మీద ఎక్కించుకొని నోట్లో బీడీ వెలిగించుకొని బండితోలుతో పోతూ ఉంటే చాలా ఆనందంగా అనిపించదని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఆ తర్వాత మళ్లీ గంగమ్మ గుడి దగ్గరికి రావడం ఈ అద్భుతమైనటువంటి ఏర్పాట్లు భక్తుల కోలాహల ఆనందాలను చూడడం చాలా సంతోషం అనిపించిందని అన్నారు . గంగమ్మ జాతర ఆనాడు పాలేగాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా చూస్తే నేడు పాలకవర్గాలపై ప్రజలంతా గంగమ్మ లాంటి కోపంతో తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన ప్రజలకు సూచించారు ఈ గంగమ్మ గుడి సందర్శనలో తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కే మోహన్ కుమార్ రాజు , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు జిల్లా కార్యదర్శి పి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ , తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కే పద్మనాభరెడ్డి మహేంద్ర అల్లా బక్షు జనార్ధన్ రాము తదితరులు పాల్గొన్నారు.

# గౌరెల్లిగుట్ట శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి 7వ వార్షికోత్సవ వేడుకలు

### గౌరెల్లి గుట్ట లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహణ



**అబ్దుల్లాపూర్మేట్. ఈరోజు తెలంగాణ మే 13** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మేట్ మండలంలోని గౌరెల్లి గ్రామంలో ఉన్న గౌరెల్లి గుట్టలో 7వ వార్షికోత్సవ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో జరిగే ఈ మహోత్సవానికి ఈ ఏడాది కూడా వేలాదిగా భక్తులు వివిధ గ్రామాల పట్టణాల నుంచి తరలివచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం విద్యుద్దీపాలు, పుష్పాలతో అద్భుతంగా అలంకరించబడింది. ఉదయం నుంచి సుప్రభాత సేవ, హోమాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు, అన్నదాతలు ఏర్పాటు చేశారు.ఈ మహోత్సవానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ కొత్త అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, టూరిజం మాజీ చైర్మన్,ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ ధనరాజ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ సంతోషం, శాంతి, సంపద కలగాలని వారు ఆకాంక్షించారు. సనాతన హిందూ ధర్మం వ్యాప్తికి ఇలాంటి కార్యక్రమాలు అవశ్యకమని పేర్కొన్నారు.దేవాలయ కమిటీ అధ్యక్షులు నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు నీరుడు రాజు ముదిరాజ్, చెట్టి గారి రాజేష్ గౌడ్, గ్యార దివ్య దాస్ తదితరులు మాట్లాడుతూ... భక్తుల సహకారంతో ఈ కళ్యాణ మహోత్సవం మరింత వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న దాతలు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వేడుకల్లో ఎల్బీనగర్ డిసిపి సిహెచ్. ప్రవీణ్ కుమార్,అడిషనల్ డీఎస్పీ కోటేశ్వరరావు, నాగోల్ సీఐ సూర్య నాయక్, ఎస్సైలు , అర్చకులు ,ప్రధానార్చకులు, భక్తుల సౌకర్యార్థం ఆలయం పరిసరాల్లో శుభ్రత చర్యలు చేపట్టగా, ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ విభాగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. స్వామివారి దర్శనం పొందిన భక్తులు తమ కుటుంబ సుఖసంతోషాలు కోసం స్వామివారిని వేడుకున్నారు. అదేవిధంగా హయత్ నగర్ వివేర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంపును నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# వాణిజ్యమే ట్రంప్ కార్డ్!

మొత్తానికి భారత్- పాకిస్తాన్ ఘర్షణకు తెరదించిన ఘనతను అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తన ఖాతాలో వేసుకున్నారు. 'ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించింది. సరైన సమయంలో విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించినందుకు రెండు దేశాలకూ ధన్యవాదాలు' అంటూ తన ట్రూత్ సోషల్‌లో ట్రంప్ చేసిన పోస్ట్ సభ్యదేశాలనే కాదు, మన దేశంలోని రాజకీయ పక్షాలను కూడా ఆశ్చర్యంలో ముంచెత్తింది. భారత్- పాకిస్తాన్ ఘర్షణలో తలదూర్చబోమంటూ కాల్పుల విరమణకు సరిగ్గా రెండు రోజుల ముందు అమెరికా ఉపాధ్యక్షుడు స్వయంగా చేసిన ప్రకటన ఏ గాలికి కొట్టుకుపోయిందో తెలియదు. ట్రంప్ ప్రకటన వెలువడిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి సైతం తాము ఇరు దేశాల ప్రధానులతోను, జాతీయ భద్రతా సలహాదారులతోనూ చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో ఇరు దేశాలతో వాణిజ్యం నిలిపేస్తానంటూ తాను తేల్చిచెప్పడంతోనే అవి దిగివచ్చాయని, వాణిజ్యాన్ని తాను వాడినట్లుగా ఇతరులెవరూ వాడలేదని ట్రంప్ చెప్పుకున్నారు. నిజమే, వియ్యానికైనా, కయ్యానికైనా వాణిజ్యమే ఆయనకు ట్రంప్ కార్డు. ఇప్పుడు అదే కార్డును ఉపయోగించి, భారత్- పాక్‌లతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోబోతున్నారు. స్వదేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆయన సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగిస్తున్నారు. సుంకాల కొరడా ఝుళిపించి, అనేక దేశాలను వాణిజ్య చర్చలకు రప్పించేలా చేయగలిగారు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్విందంటూ ఉక్రెయిన్‌ను తప్పుబట్టి, ఇప్పటివరకూ అమెరికా అందిస్తున్న సహాయాన్ని నిలిపివేస్తామంటూ బెదిరించి, ఆ దేశంలో అరుదైన ఖనిజాల తవ్వకాన్ని గుత్తకు తీసుకున్నారు.కాల్పుల విరమణ తమకు అంగీకారమేనంటూ రష్యా- ఉక్రెయిన్ చేసిన తాజా ప్రకటన దరిమిలా, ఈ ఘనత కూడా ట్రంప్ ఖాతాలోనే పడటం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే, రష్యాతోనూ ఆయన నేరుగా వాణిజ్య ఒప్పందాలకు ఎగబడతారనడంలో సందేహం లేదు. కొత్త బిచ్చగాడు పొద్దెరగడన్నట్లు అధికార పగ్గాలు చేపట్టిందే తడవు దేశదేశాలనూ బెదిరించి మరీ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం పనిగా పెట్టుకున్న ట్రంప్ మహాశయుడు చైనా కొమ్ములు మాత్రం వంచలేకపోయారు. దాంతో బతిమాలి, బుజ్జగించి బీజింగ్‌ను దారికి తెచ్చుకున్నట్లు తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. పోటాపోటీగా విధించుకున్న సుంకాలను తగ్గించుకునేందుకు ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా అంగీకారం కుదరడానికి ట్రంప్ ఓ మెట్టు దిగిరావడమే కారణం.రేపోమాపో ఇరాన్‌తోనూ ఇదే విధంగా ఆయన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకున్నా ఆశ్చర్యపోనక్కరలేదు. అణు ఒప్పందానికి తలొగ్గాలని, లేనిపక్షంలో ఏకాకిని చేసి, ఏ సహాయమూ అందకుండా చేస్తామంటూ ఆ దేశాన్ని దారికి తెచ్చుకునేందుకు అమెరికా కుయుక్తులు పన్నుతోంది. విచిత్రమేమంటే, ఈ ఘర్షణలో ట్రంప్ మహాశయుడు భారత్‌తో సమానంగా పాకిస్తాన్‌ను చూడటం. ఉగ్రవాదానికి పాకిస్తాన్ పాలుపోసి పెంచిందన్న నగ్నసత్యం ఆయనకు తెలియనిదేమీ కాదు. ట్విన్ టవర్స్‌పై దాడికి మూలకారకుడైన ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయమిచ్చి ఆదుకున్నది దాయాది దేశమే. పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఉగ్రవాదులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారన్నది చేదు నిజం. పహల్గాంలో అమాయక ప్రజల ప్రాణాలు తీసింది కూడా పాక్ ఉగ్రవాదులే.ఇవన్నీ తెలిసినా ప్రస్తుత ఘర్షణలో భారత్‌కు ఎంత ప్రాధాన్యమిచ్చారో అంతే ప్రాధాన్యాన్ని పాకిస్తాన్‌కూ ఇవ్వడం వెనుక కారణాలు వేరు. క్రమక్రమంగా చైనా గుప్పిట్లోకి వెళ్లిపోతున్న దాయాది దేశాన్ని మళ్లీ తన అధీనంలోకి తెచ్చుకోవడం, వీలైతే అప్పులిచ్చి 'ఆదుకోవడం' ఆయన ప్రధాన వ్యూహంగా కనబడుతున్నది. భారత్ వద్దు వద్దంటున్నా పాకిస్తాన్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి తాజాగా బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం చేయడం వెనుక అమెరికా హస్తం ఉందన్న వార్తలు కూడా వినవస్తున్నాయి. ఇది చాలదన్నట్లు కశ్మీర్ విషయంలోనూ మధ్యవర్తిత్వం నెరిపేందుకు ట్రంప్ ఉత్సాహపడుతున్నారు. ఇరుదేశాలకు చెందిన ఈ వివాదంలో ఇతరుల జోక్యం సహించేది లేదంటూ భారత్ పదేపదే తెగేసి చెబుతున్నా, పట్టించుకోకపోవడం ట్రంప్ తెంపరితనానికి నిదర్శనం. ఒకప్పటిలా పాకిస్తాన్‌తో అంటకాగాలని అగ్రరాజ్యం ఆశిస్తే, ఆసియాలో ప్రబల ఆర్థిక శక్తిగా చైనాకు పోటీగా ఎదుగుతున్న భారత్‌ను దూరం చేసుకున్నట్లే. అదే జరిగితే చైనాను దీటుగా ఎదుర్కొనేందుకు ఆసియాలో పాగా వేయాలన్న అమెరికా కల నెరవేరడం జరగని పని.- ఇప్పటికే పీకల లోతు అప్పుల్లో కూరుకుపోయిన పాకిస్థాన్ మన దేశంతో యుద్ధానికి కాలుదువ్వుతుండడం ఏమాత్రం ప్రయోజనం కలిగించదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్గతంగా బలూచిస్థాన్ తిరుగుబాటు సంఘర్షణలు గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నా నివారించలేని నిస్సహాయ స్థితిలో పాక్ కొట్టుమిట్టాడుతోంది. దీనికి తోడు పుండు మీద కారం జల్లినట్టు ఆర్థిక కుంగుబాటు పాక్‌ను పట్టిపీడిస్తోంది. అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ ప్రకారం యుద్ధాన్ని భరించే పరిస్థితి పాక్‌కు ఏమాత్రం లేదు. ఈ నేపథ్యంలో భారత్‌తో యుద్ధం సాగించడానికి రణతంత్రం రూపొందించడం చేతకాని తనమే. అనేక నిత్యావసరాల కోసం ఇతర దేశాలపై పాకిస్థాన్ ఆధారపడుతోంది. దివాలా స్థితిలో ఉన్న పాక్‌ను చైనా, సౌదీ అరేబియా, ఖతార్‌తోపాటు ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ (ఐఎంఎఫ్) లే ఆర్థికంగా ఆదుకొంటూ వస్తున్నాయి.2024 డిసెంబర్ నాటికి పాకిస్థాన్ అప్పు 131 బిలియన్ డాలర్లు కాగా, మళ్లీ ఇప్పుడు కొత్త రుణం కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి ముందు మోకరిల్లవలసి వచ్చింది.

# రిజర్వేషన్లపై కులగణన ప్రభావం



భారత దేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండే జనాభాను లెక్కించడం మొదలైంది. 1881లో మొదలైన జనగణన ప్రతి పదేళ్ళకోసారి లెక్కించడం జరుగుతున్నది. 1931 జనగణన వరకు కులాల వివరాల్ని కూడా సేకరించేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జరిగిన జనగణన నుండి షెడ్యూల్డు కులాలు, తెగల వారిని మినహాయించి మిగిలిన కులాల వివరాల్ని నమోదు చేయడం లేదు. 2021 లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి వల్ల జరగలేదు. వివిధ రాష్ట్రాలో అసెంబ్లీ ఎన్నికలు, తదనంతరం లోక్‌సభ ఎన్నికలు జరగడంతో జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్రం అనూహ్యంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేయనున్నట్లు ప్రకటించింది. జనాభా లెక్కలు అనే అంశం భారత రాజ్యాంగంలోని కేంద్ర జాబితాలో పేర్కొనబడిన అంశం కాబట్టి కేంద్రమే సమగ్రంగా జనగణన చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భారత దేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఎన్ని ఉన్నా మనమంతా భారతీయులమనే భావన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగే ఎనిమిదో జనగణన ఇది. దీంట్లో కులాలవారీగా వివరాల్ని సేకరించడం ద్వారా దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు, 8 కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల్లో ఆయా సామాజిక వర్గాల్లోని కులాల జనాభాతోపాటు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారి వాటా కూడా తెలిసే అవకాశం ఉంటుంది. దేశంలో జనాభాను ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలుగా వర్గీకరించారు. అయితే ఒక్కో కులం, ఒక్కో రాష్ట్రంలో, ఒక్కో వర్గంలో ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాల సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా ఈ విధంగా వర్గీకరించబడ్డాయని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో ఒక సామాజిక వర్గం ఒసి జాబితాలో ఉంటే మరో రాష్ట్రంలో బిసి జాబితాలో చేర్చబడింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 వరకు బిసి జాబితాలో ఉన్న కొన్ని కులాల్ని ఎస్‌టి జాబితాలోకి చేర్చడం జరిగింది. ఇప్పటికీ చాలా కులాలు తమను బిసి, ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలతోపాటు కులాల వారీగా వివరాల్ని సమగ్రంగా సేకరించడం వల్ల దేశవ్యాప్తంగా ఏయే కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది.

దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే వీలుంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రచారం చేసింది.తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ పరిమితిని తొలగిస్తామని కూడా చెప్తోంది. దేశవ్యాప్తంగా పౌరులందరికీ విద్య, ఉద్యోగావకాశాలతోపాటు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పించడం రిజర్వేషన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు. 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్‌సి సామాజిక వర్గజనాభా 16.6% అయితే వారికి 15% రిజర్వేషన్, ఎస్‌టి జనాభా 8.6% అయితే వారికి 7.5% రిజర్వేషన్ అమలవుతుంది. ఒబిసి జాబితాలో ఉన్న వారికి 27% రిజర్వేషన్ అమలు అవుతుంది. అయితే ఒబిసి జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. పేదరికానికి కులం, వర్గంతో సంబంధం లేదని 2019 లో కేంద్ర ప్రభుత్వం ఒసిల్లోని పేదల కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్లుఎస్ చట్టం తీసుకువచ్చి 15(6), 16(6) ఆర్టికల్స్ ప్రకారం 10% రిజర్వేషన్‌ను కల్పించింది. దీంతో దేశంలోని ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల్లో అర్హులైన ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అవకాశం ఏర్పడింది.రిజర్వేషన్ అనే అంశం సమాజంలోని సామాజిక న్యాయం, సమానత్వం, చట్టపరమైన పరిమితుల మీద ఆధార పడి ఉంటుంది.ఈ అంశం పై భారత సుప్రీంకోర్టు 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50% పరిమితిని నిర్దేశించింది.

తెలంగాణలో కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో బిసిలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా కులగణన నిర్వహించి రాష్ట్ర జనాభా 3.70 కోట్లని తెలిపింది. దేశంలో రిజర్వేషన్ పెంపు అంశం తెర మీదకు వచ్చినపుడు అందరికీ తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ విధానం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల న్యాయ సమీక్షకు అతీతంగా మారింది. 2007లో వచ్చిన ఐ.ఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ 9 వ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని, అవి న్యాయ సమీక్షకు అతీతం కావని పేర్కొంది. రిజర్వేషన్ పెంపు అంశం కేంద్ర పార్లమెంటు అధికార పరిధిలో రాజ్యాంగ సవరణతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రభావం రిజర్వేషన్ల పై ఏ విధంగా ఉండబోతుందో అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది.

# ఇరుకునపడిన ఈశాన్య భారతం

భారతదేశం ఈశాన్యం, తూర్పు ప్రాంతాలలోని అసోం, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపురలను సెవెన్ సిస్టర్స్‌గా వ్యవహరిస్తారు. ఈ రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్ భౌగోళిక, రాజకీయ నేపథ్యంలో ప్రత్యేకమైనవి. ఈ రాష్ట్రాలు బంగ్లాదేశ్, చైనా, మయన్మార్, భూటాన్‌లతో సరిహద్దులను పంచుకుంటాయి. ఇవి భారతదేశ భద్రతా వ్యవస్థలో కీలకమైన సరిహద్దుగా మారా యి. భారతదేశం పాకిస్తాన్ వివాదం కొన్ని విధాలైన సవాళ్లను తీవ్రతరం చేస్తున్నది. భద్రతాపరమైన సవాళ్లు ఈశాన్యానికి తిరుగుబాట్ల చరిత్ర ఉంది. నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగలిమ్ (ఎన్ఎస్‌సిఎన్) యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆప్ అసోం (యుఎల్ఎఫ్ఎ) వంటి గ్రూప్‌లు ఈ ప్రాంత ప్రజలలోని అసంతృప్తిని ఉపయోగించుకుంటున్నాయి. పాకిస్తాన్, చైనాలు ఈ ప్రాంతాన్ని అస్థిరపరచే లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని భారత ప్రభుత్వం భావిస్తోంది. పాక్ నిఘా సంస్థలు బంగ్లాదేశ్ ద్వారా తిరుగుబాటు గ్రూప్‌లకు మద్దతు ఇస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ప్రస్తుత వివాదం అటువంటి కార్యకలాపాలకు మరింత ఊతం ఇవ్వవచ్చు. ఎందుకంటే పాకిస్తాన్ కశ్మీర్ నుంచి భారతదేశం దృష్టిని మళ్లించడానికి ఇక్కడి చిచ్చును తీవ్రతరం చేయవచ్చు. బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ముఖ్యంగా 2024 ఆగస్టులో బంగ్లా ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతురాలై, మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆదేశంలో రాజకీయ అస్థిరత పెరిగింది. హసినా ప్రభుత్వం గతంలో తిరుగుబాటు గ్రూప్‌లపై కఠిన చర్యలు తీసుకుంది. సరిహద్దు భద్రత విషయంలో భారతదేశానికి సహకరించింది. అయితే, బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం చైనా, పాకిస్తాన్ వైపు మొగ్గుచూపడం ఆందోళనలను రేకెత్తిస్తోంది. భారత్- పాక్ యుద్ధం జరిగితే, ఈశాన్య భారతాన్ని బంగ్లాదేశ్, చైనా విలీనం చేసుకోవాలని రిటైర్డ్ మేజర్ జనరల్ ఎఎల్ ఎం ఫజూర్ రెహమాన్ వంటి బంగ్లా నాయకులు చేసిన రెచ్చగొట్టే ప్రకటనలు ఉద్రిక్తతలను పెంచాయి.ఇది రాజకీయ ఎత్తుగడగా తీసివేసినా, ఇలాంటి వాగుడు భారత వ్యతిరేక భావనను, సరిహద్దు ఉగ్రవాదాన్ని పెంచే ప్రమాదం ఉంది. అసోం, త్రిపుర, మేఘాలయ, మిజోరాంలలో 4,096 కిలోమీటర్ల మేరకు ఉన్న భారత- బంగ్లాదేశ్ సరిహద్దు ద్వారా అక్రమ వలసలు, ఆయుధాల అక్రమరవాణా, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అవకాశం ఉంది. బంగ్లాదేశ్‌లోని జమాతే- ఇ- ఇస్లామీ, అన్సరుల్లా బంగ్లా టీమ్ వంటి ఇస్లామిక్ గ్రూప్ లపై తాత్కాలిక ప్రభుత్వం నియంత్రణలను సడలించడం వల్ల భారతదేశం తూర్పు ప్రాంతంలో మళ్లీ టెర్రరిస్ట్ నెట్ వర్క్ బలపడవచ్చు. బంగ్లాదేశ్‌లో చైనా ప్రభావం పెరుగుతున్న తీరు, భారత చైనా సరిహద్దుల్లో దాని విస్తరణ విధానాలు మరింత ముప్పు కలిగిస్తున్నాయి. ఈశాన్య ప్రాంతం, ముఖ్యంగా అరుణాచల్‌ప్రదేశ్ భారత- చైనా సంబంధాలలో ఒక కీలకమైన అంశం.చైనా ఈ ప్రాంతాన్ని -దక్షిణ టిబెట్-గా పేర్కొంటోంది. ఇక బంగ్లాదేశ్‌తో ఓడ రేవులు, మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు, చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బిఆర్ఐ) ప్రాజెక్టులు వ్యూహాత్మకంగా భారతదేశాన్ని చుట్టుముట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈశాన్య భారతం ప్రధాన భూభాగానికి అనుసంధానంగా ఉన్న ఇరుకైన స్ట్రిప్ సిలిగురి కారిడార్ సమీపంలోప్రతిపాదించిన చైనా వైమానిక స్థావరం భారతదేశం భద్రతాపరమైన ఆందోళనలను పెంచుతోంది. భారత్ పాక్ వివాదంవల్ల చైనా భారతదేశంతో గల తన పశ్చిమ సరిహద్దుపై మరింత దృష్టి పెట్టే అవకాశం ఉంది. 1971 భారతదేశంతో జరిగిన యుద్ధంలో పాకిస్తాన్‌కు చైనా ఆయుధాలు సరఫరా చేయడంతోపాటు అన్ని విధాలా మద్దతు ఇచ్చింది.అలాంటి చైనా ఇప్పుడు భారతదేశాన్ని బలహీనపరచడానికి పాకిస్తాన్‌కు



మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. చైనా పాకిస్తాన్ సమన్వయంతో నడిపే వ్యూహం భారతదేశం సైనిక వనరులను దెబ్బతీయవచ్చు. అలాగే పాక్-, చైనా, అస్థిర బంగ్లాదేశ్‌లతో కూడిన మూడు దేశాలను భారతదేశం వ్యూహాత్మకంగా ఎదుర్కోవలసి రావచ్చు. వాణిజ్యం, కనెక్టివిటీ కోసం ఈశాన్య రాష్ట్రాలు బంగ్లాదేశ్ పై ఎక్కువ ఆధారపడతాయి. చిట్టగాంగ్ ఓడరేవు, అగర్తల- అఖౌరా ప్రాజెక్టు వంటి రైలు మార్గాల ప్రాధాన్యత ఈ ప్రాంతం అంతర్జాతీయ మార్కెట్లతో ఏకీకరణకు దోహదపడుతుంది. 2022- 23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం- బంగ్లాదేశ్ మధ్య జరిగిన ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 15.9 బిలియన్ అమెరికా డాలర్లు. ఇది ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు మద్దతు నిస్తోంది. బంగ్లాదేశ్ ఈ ప్రాంతానికి 2 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేస్తుంది.భారత- పాకిస్తాన్ వివాదం, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక భావనలు, దిగజారుడు ధోరణులు భారత్- బంగ్లాదేశ్ సంబంధాలకు ముప్పుగా కన్పిస్తున్నాయి. యూనస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా భారతదేశం 2025 ఏప్రిల్‌లో బంగ్లాదేశ్ ఎగుమతుల కోసం ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యాలను ఉపసంహరించుకుంది. ఇది ఆర్థిక పతనానికి దారితీసే ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. వాణిజ్యం, కనెక్టివిటీలో ఏర్పడుతున్న అంతరాయాలు ఈశాన్యాన్ని ఒంటరిగా చేస్తాయి. భారతదేశం- యాక్ట్ ఈస్ట్ -విధానాన్ని, బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, శ్రీలంక, థాయిలాండ్ ఆర్థిక కౌన్సిల్ (బిఐఎంఎస్ టిఇసి) వంటి ప్రాంతీయ ఏకీకరణ ప్రయత్నాలనూ బలహీన పరుస్తాయి.బంగ్లాదేశ్‌లో రాజకీయ గందరగోళం, భారత్- పాక్ వివాదం వల్ల శరణార్థుల సంక్షోభం మళ్లీ తలెత్తే ప్రమాదం ఉంది. 1971లో బంగ్లాదేశ్ విముక్తి సమయంలో లక్షలాది మంది బంగ్లాదేశీయులు భారతదేశానికి పారిపోయారు. మళ్లీ ఇలాంటి అస్థిరత మళ్లీ వలసలకు దారితీయవచ్చు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలసవచ్చిన వారే కోటీ 50 లక్షలకు పైగా ఉన్నారని అంచనా. ఇప్పటికే పలు సామాజిక ఉద్రిక్తతలతో పోరాడుతున్న ఈశాన్య ప్రాంతం దుర్బలంగా ఉంది. దీనికి తోడు బంగ్లాదేశీ జాతీయులు ఆశ్రయం పొందకుండా నిరోధించాలని నార్త్ ఈస్ట్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ భారత ప్రభుత్వాన్ని కోరుతోంది. ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడుల భారతదేశంలో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. జాతి, మతపరమైన అంశాలలో సున్నిత లోపాలు గల ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్‌లో మతపరమైన ఉద్రిక్తతలకు ఆజ్యంపోసే ప్రమాదమూ ఉంది.అవామీలీగ్ షేక్ హసీనాను పదవీచ్యుతురాలిని చేసిన విద్యార్థుల తిరుగుబాటు తర్వాత బంగాదేశ్‌లో రాజకీయ చిత్రం అస్థిరంగా ఉంది. మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాలను, పెరుగుతున్న మతోన్మాదం, భారత దేశంతో దెబ్బతిన్న సంబంధాల మధ్య చాలా సవాళ్లను ఎదుర్కొంటోంది. మొదటినుంచి భారత దేశాన్న శత్రువుగా భావించే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారం అందుకొనే అవకాశం ఉంది. అదే జరిగితే, బంగ్లాదేశ్ చైనా, పాకిస్తాన్‌లకు మరింత దగ్గరయ్యే వీలు ఉంది. ఈమధ్య కొత్తగా భారతీయ వస్తువులను బహిష్కరించాలని సమర్థించే ఇండియా అవుట్ ప్రచారం మొదలైంది. హసీనాకు భారతదేశం మద్దతు ఇస్తున్నదన్న భావనతో ఆజ్యంపోసుకున్న ఈ ప్రచారం భారత వ్యతిరేకతను ప్రతిబింబిస్తోంది. ఈ మార్పు భారతదేశంపై వ్యూహాత్మక ప్రభావాన్ని చూపుతుంది.హసీనా ప్రభుత్వం ఉగ్రవాద నిరోధక చర్యలు చేపట్టడమే కాకా, కనెక్టివిటీ ప్రాజెక్టులను సులభతరం చేసింది. కానీ, తాత్కాలిక ప్రభుత్వం ఇస్లామిక్ నాయకులను విడుదల చేయడం, చైనా, ఇస్లామాబాద్‌లతో సంబంధాలు ఆ ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తున్నాయి. చైనా బంగ్లాదేశ్ కు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఆపర్ చేయడం, బంగ్లాలోని ఇస్లామిక్ వర్గాలకు పాక్‌తో గల అనుబంధం, బంగ్లాదేశ్‌ను భారత వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డాగా మార్చవచ్చు. ఇది భారతదేశం తూర్పు ప్రాంతం భద్రతను క్లిష్టతరం చేయవచ్చు. భారత్ పాకిస్తాన్ వివాదం, ప్రాంతీయ అస్థిరత ప్రభావాన్ని తగ్గించడానికి, భారతదేశం బహుముఖ వ్యూహాన్ని అవలంబించాలి.

# నల్లమలలో జంగిల్ సఫారీ..

# అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు






నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్తరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్‌టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది. రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషధ మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

## మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

**ముఖ్యాంశాలు**

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

**ఎలా చేరుకోవాలి**


మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

**ఎక్కడ ఉండాలి**

మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.


# వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే..

# ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. ఢిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిధిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

**స్పెయిన్..**

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్ల లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

**స్విట్జర్లాండ్..**

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

**లండన్..**

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..

బుధవారం 14 మే 2025

# గురువారం షిరిడీ సాయిబాబును ఇలా పూజించి చూడండి..

# అనుగ్రహంతో కష్ట, నష్టాలు దూరం అవుతాయి..



**షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు.గురువారం సాయిబాబా ఆరాధనకు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకే సాయిబాబాను విశ్వసించే వారు ఆయనను పూజలతో పూజించడమే కాకుండా ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం కూడా ఉంటారు. సాయిబాబాను హృదయపూర్వకంగా ఆరాధిస్తే తన భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని విశ్వాసం. ఎవరైనా షిర్డీ సాయిబాబాను మనస్ఫూర్తిగా ఆరాధిస్తే, ఆయనను స్మరిస్తే, సాయిబాబా తమ జీవితంలో ఆనందాన్ని నింపుతాడని నమ్మకం. గురువారం రోజున చేసే పూజ విధానం .. ప్రాముఖ్యతను ఈ రోజు తెలుసుకుందాం.షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు. విశ్వాసాల ప్రకారం, సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టము ఎదురైనా వాటిని తొలగిస్తాడని విశ్వాసం.**

**సాయి పూజ విధానం**

సాయిని పూజించాలంటే ముందుగా గురువారం బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని.. అభ్యంగ స్నానమాచరించాలి.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు ఎలా ఉండాలి, ఏ దిశలో ఏమి ఉండాలి? పూర్తి వివరాలు మీ కోసం..

స్నానం చేసిన తర్వాత సాయిబాబాను ధ్యానించాలి. గురువారం ఉపవాస దీక్షను చేపట్టాలి.

శరీరం, మనస్సు స్వచ్ఛంగా ఉండేలా చూసుకుని సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్టించి.. దానిపై గంగాజలం చల్లండి. విగ్రహంపై పసుపు రంగు వస్త్రాన్ని ఖచ్చితంగా ఉంచాలి.

సాయిబాబా విగ్రహానికి కుంకుమ, పూలు, అక్షతలు కూడా సమర్పించాలి.

పళ్ళెంలో అగరబత్తులు, నెయ్యి వేసి సాయిబాబాకు హారతినివ్వాలి.

ముఖ్యంగా విగ్రహానికి పసుపు పుష్పాలను సమర్పించండి. అనంతరం అక్షత, పసుపు పువ్వులను చేతిలోకి తీసుకుని బాబా కథను వినండి.

సాయిబాబా పూజకు పసుపు రంగు శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే బాబాకు పసుపు మిఠాయిలను మాత్రమే సమర్పించండి.

పూజ అనంతరం నైవేద్యం పెట్టిన మిఠాయి ప్రసాదాన్ని అందరికీ పంచండి. మీరు దానం చేయగలిగితే, మీ సామర్థ్యం మేరకు ఆపన్నులకు దానం చేయండి.

సాయిబాబా ఉపవాసం ఎప్పుడు ఆచరిస్తారు?

సాయిబాబా వ్రతాన్ని ఆచరించడానికి గురువారం అత్యంత విశిష్టత కలిగిన రోజు. బాబా భక్తులు ఈ రోజున ఉపవాసం ప్రారంభించి నియమ నిబంధనల ప్రకారం పూజలు చేయాలి. కనీసం 9 గురువారాలు ఉపవాసం పాటించాలి. ఉపవాస సమయంలో పండ్లు తినడం మంచిది. ఉపవాసం ప్రారంభించేటప్పుడు 5, 7, 9, 11 లేదా 21 వారాలు ఉపవాసం ఉంటానని చెప్పాలి. గురువారం రోజున ఉపవాసం ఉన్నవారు ఈ రోజున పేదలకు ఆహారాన్ని అందించాలి. శక్తిమేరకు దానం చేయాలి. పేదలకు సేవ చేసిన వారి పట్ల సాయిబాబా చాలా సంతోషిస్తారు.

సాయిబాబా ఉపవాసం చేసే విధానం

గురువారం సాయిబాబా ఉపవాసం దీక్ష సంకల్పించాలి. బాబాను నిర్మల హృదయంతో పూజిస్తేనే గురువారం వ్రతం చేసిన ఫలితం లభిస్తుంది.చిన్నపిల్లలు, వృద్ధులు లేదా స్త్రీలు ఎవరైనా సరే ఉపవాసాన్ని ఆచరించవచ్చు కానీ ఉపవాసాల సంఖ్య 9 గురువారాలు ఉండాలి.బాబా ఉపవాస సమయంలో మనశ్శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులపై పగ పెంచుకోకుండా ప్రయత్నించండి.లేకపోతే పూజ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

కఠిన ఉపవాస దీక్ష బాబా మెచ్చరు. కనుక మీ సామర్థ్యాన్ని బట్టి ఈ ఉపవాసాన్ని పాటించవచ్చు. ఒక పూట భోజనం లేదా పండ్లు, అల్పాహారం కూడా తీసుకోవచ్చు.

ఏవైనా అనుకోని కారణాల వల్ల మీరు గురువారం ఉపవాసం మిస్ అయితే లేదా అలా చేయలేకపోతే.. ఆ గురువారం లెక్కించవద్దు. నెక్స్ట్ గురువారం ఉపవాసం కొనసాగించండి.

ఉపవాస సమయంలో సాయిబాబాకు ప్రసాదం సమర్పించిన తర్వాత, దానిని ఇతరులకు పంచాలి.

స్త్రీలు ఉపవాస సమయంలో రుతుక్రమం మొదలైన సమస్యలను ఎదుర్కొంటే లేదా కొన్ని కారణాల వల్ల ఉపవాసం చేయలేకపోతే, వారు ఇతర గురువారాల్లో కూడా ఉపవాసం ఉండవచ్చు.

బాబా ఉపవాసం చేస్తున్న సమయంలో బాబా సచ్చరిత వంటి పుస్తకాలను 5, 11 లేదా 21 పుస్తకాలను బంధువులకు లేదా పొరుగువారికి ఇవ్వవచ్చు. ఇలా చేయడం వలన ఉద్యాపనను పూర్తి అవుతుంది.

ఆఖరి రోజున ఉపవాస సమయంలో ఉపవాసం ఉండే వ్యక్తి పేదలకు అన్నదానం చేయాలి.

ఉపవాస సమయంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దీపం వెలిగించండి.

ఉపవాస సమయంలో మీరు టీ, పండ్లు మొదలైన వాటిని కూడా తీసుకోవచ్చు.

సాయి వ్రతం సమయంలో చేయకూడని తప్పులు

సాయిబాబాకు ఉపవాస చేసే సమయంలో ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించకండి.

సాయిబాబాను పూజించేటప్పుడు గొప్పను ప్రదర్శించవద్దు. లేదా ఎక్కువ నైవేద్యాలు పెట్టకూడదు.


సాయిబాబాకి ప్రసాదం అందించిన తర్వాత, మరుసటి రోజు ఆ ప్రసాదాన్ని ఎప్పుడూ భద్రపరచకండి.

సాయిబాబా కు నైవేద్యంగా పెట్టిన తర్వాత మిగిలిపోయిన ప్రసాదాన్ని ఎప్పుడూ విసిరివేయకూడదు. అందుకు బదులుగా ఆ ప్రసాదాన్ని ఆవులకు, కుక్కలకు లేదా ఇతర జీవులకు పంచండి.

షిర్డీ సాయిబాబాను పూజించేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి.. లేకపోతే మీరు బాబాను పూజించినా పూర్తి పుణ్యాన్ని పొందలేరు.

# ప్రతిరోజూ ఈ పనులు చేస్తే లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవచ్చు...!





మనలో ప్రతి ఒక్క వ్యక్తి మంచి ఆదాయం కావాలని కోరుకుంటాడు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం ఉన్న వారికి మాత్రమే వారి జీవితంలో భారీగా సంపద లభిస్తుంది. ఎందుకంటే సంపదకు దేవతగా లక్ష్మీదేవినే భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండే వారికి తమ జీవితంలో ఎప్పటికీ ధనానికి, ధాన్యానికి కొరత అనేదే ఉండదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. అయితే ఆ తల్లి ఎక్కువ సమయం ఒకే చోట ఉండదు. అందుకే ఆ లక్ష్మదేవి మీ ఇంట్లో ఎక్కువ సమయం ఉండేందుకు శాస్త్రాల ప్రకారం కొన్ని పనులు చేయాలి. అప్పుడే లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది. మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సు కూడా ఉంటాయి.

శాస్త్రాల ప్రకారం తులసి దేవిని లక్ష్మి స్వరూపంగా భావిస్తారు. తులసి మొక్క ఉన్న ఇంట్లో విష్ణుమూర్తి అనుగ్రహం కచ్చితంగా ఉంటుంది. అందుకే మీ ఇంట్లో తులసి మొక్కను నాటాలి. ప్రతిరోజూ తులసి మొక్కకు పూజ చేసి నీరు సమర్పించాలి. తులసిని ఇంటికి ఈశాన్య దిశలో నాటాలి. ఆదివారం, బుధవారాల్లో తప్ప తులసి మొక్కను తాకడం వల్ల మీ శరీరం శుద్ధి అవుతుందని, రోగాలు దూరమవుతాయని చాలా మంది నమ్ముతారు. తులసి దర్శనం వల్ల పాపాలు తొలగిపోతాయి. ఈ కారణంగా మీ ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కను నాటాలి. శాస్త్రాల ప్రకారం, మీ ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగించడానికి ఆవు పేడతో చేసి బెరణిపై ధూపం కాల్చాలి. ఆ పొగ ఇంట్లోని ప్రతి మూలకు చేరేలా చూడండి. ఈ పనిని ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజున చేయాలి. దీని వల్ల మీ ఇంట్లో ప్రతికూల శక్తులు తొలగిపోయి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాదు మీ ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.దీపం వెలిగించాలి..లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం కావాలనుకునే వారు ప్రతి శనివారం సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం దగ్గర అరలి చెట్టు కింద ఆవాల నూనె దీపం వెలిగించాలి. అరటి చెట్టు కింద దీపం వెలిగించిన తర్వాత ఆ చెట్టుకు మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది.శాస్త్రాల ప్రకారం, ప్రతి నెలా మీ వేతనంలో కొంత భాగాన్ని దేవుని పేరు మీద ఆలయానికి విరాళంగా ఇవ్వాలి. దీని వల్ల దేవుడి దయ మీపై ఉండేలా చేస్తుంది. మీ దగ్గర ఉన్న ఆదాయాన్ని కొంత భాగం సామాజిక సేవకు, మరికొంత భాగం ఖర్చులకు, పెట్టుబడులకు ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల మీరు లక్ష్మీదేవి ఆశీస్సులను పొందుతారు.పైన చెప్పిన నాలుగు పరిహారాలను ప్రతిరోజూ భక్తి శ్రద్ధలతో చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు. మీరు కూడా లక్ష్మీదేవి ప్రత్యేక ఆశీస్సులు కావాలంటే ఇవి ప్రయత్నించండి.. మంచి ఫలితాలను పొందండి...

# బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...





హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌థామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్నుషులే నివాసం ఉండేవారు.

హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు.. రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

**మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...**

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ థామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

**నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...**

బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.

ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.

**బద్రినాథ్ యాత్ర వల్ల కలిగే ప్రయోజనాలు..**

బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర-నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది. ఇక్కడికొచ్చిన వారు తమ మనసులో ఏం కోరుకున్న అది కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. ఛార్‌థామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు.

# కృష్ణాష్టమికి 56 రోజుల నైవేద్యాల సమర్పణకు గల రీజన్ ఏమిటంటే?



కన్నయ్య జన్మదినాన్ని ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణ పక్షం అష్టమి తిథి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం.. కృష్ణుడి పుట్టిన రోజుని జరుపుకోనున్నారు. వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించే వ్యక్తులు, ఇస్కాన్‌తో అనుబంబంధం ఉన్న వ్యక్తులు రాత్రి జన్మాష్టమి పండుగను జరుపుకుంటారు. శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినోత్సవం సందర్భంగా.. కన్నయ్య భక్తులు పూజలో ఇతర వస్తువులతో పాటు 56 నైవేద్యాలను సమర్పిస్తారు.హిందూ మతంలో శ్రీ మహా విష్ణువు అవతారమైన శ్రీకృష్ణుని ఆరాధనకు విశిష్ట స్థానం ఉంది. కృష్ణుడి అనుగ్రహంతో అన్ని దుఃఖాలను తొలగి.. సుఖ సంతోషాలు, అదృష్టం కలుగుతుందని విశ్వాసం. దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ కోసం విష్ణుమూర్తి ఎత్తైన అవతారాల్లో పూర్ణావతారంగా భావించే శ్రీకృష్ణుడిని భావిస్తారు. కన్నయ్య జన్మదినాన్ని ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణ పక్షం అష్టమి తిథి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం.. న జరుపుకోనున్నారు. వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించే వ్యక్తులు, ఇస్కాన్‌తో అనుబంబంధం ఉన్న వ్యక్తులు ు పండుగను జరుపుకుంటారు. శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినోత్సవం సందర్భంగా.. కన్నయ్య భక్తులు పూజలో ఇతర వస్తువులతో పాటు 56 నైవేద్యాలను సమర్పిస్తారు. అయితే కృష్ణుడికి కేవలం 56 నైవేద్యాలు ఎందుకు సమర్పించబడతాయి.. ఈ సంఖ్యకు హిందూ మతపరమైన ప్రాముఖ్యత ఏమిటి? ఈ రోజు వివరంగా తెలుసుకుందాం.

**56 నైవేద్యాలకు సంబంధించిన కథ**

హిందూ విశ్వాసం ప్రకారం ఒకసారి గోకులంలోని ప్రజలు ఇంద్రుని ప్రత్యేక పూజల కోసం సిద్ధమవుతున్నారు.. అప్పుడు కృష్ణయ్య వారిని దాని వెనుక ఉన్న కారణాన్ని అడిగాడు. అప్పుడు ఇంద్రుడు సంతోషించి మంచి వర్షాలు కురిపిస్తాడని.. మంచి పంటలు పండుతాయని అందుకనే ఇంద్రుడిని పూజిస్తామని.. ఇంద్రుడి సంతోషం కోసం ఇంత పెద్ద పూజ నిర్వహిస్తామని చెప్పారు. అయితే కన్నయ్య ఈ విషయంపై స్పందిస్తూ.. గోవర్ధన్ పర్వతం నుంచి మనకు పండ్లు, కూరగాయలు, జంతువులకు మేత లభిస్తుందని.. అలాంటప్పుడు ఇంద్రుడిని ఎందుకు పూజించాలని పెద్దలను ప్రశ్నించాడు. అంతేకాదు ఇంద్రునికి బదులుగా గోవర్ధనుడిని పూజించాలని ప్రజలకు సూచించాడు.

తనకు గోకుల వాసులు పూజ చేయడం లేదన్న విషయం తెలుసుకున్న ఇంద్రుడు కోపంతో గోకులం మీద ఏడు రోజులపాటు నిరంతరాయంగా వర్షం కురిపించాడు. అయితే వర్షాల నుంచి తనను.. తన గ్రామస్తులను రక్షించడానికి కన్నయ్య చిటికెన వేలు మీద గోవర్ధన పర్వతాన్ని 7 రోజుల పాటు ఎత్తి పట్టుకున్నాడు. అలా ఇంద్రుడి గర్వ భంగం అయ్యేవరకూ కన్నయ్య ఆహారం తీసుకోకుండా తన చిటికెన వేలిపై గోవర్ధన పర్వతాన్ని ఎత్తి పట్టుకున్నాడు. ఎనిమిదవ రోజు ఇంద్రుని గర్వం భంగం అయిన తర్వాత కృష్ణుడి మహిమ తెలుసుకుని క్షమించమని కోరతాడు.. దీంతో అప్పుడు గోకుల వాసులు కృష్ణుడు తినడానికి 56 రకాల నైవేద్యాలను సమర్పించారని నమ్ముతారు.

**నైవేద్యాల సమర్పణ ప్రాముఖ్యత..**

హిందూ విశ్వాసం ప్రకారం ఒక రోజులో ఎనిమిది ప్రహార్లు ఉంటాయి. శ్రీకృష్ణుడు రోజుకు ఎనిమిది సార్లు భోజనం చేసేవాడు. దేవతలకు రాజైన ఇంద్రుడికి గుణపాఠం చెప్పేందుకు శ్రీకృష్ణుడు 7 రోజుల పాటు గోవర్ధన పర్వతాన్ని తన వేలికి పట్టుకుని ఉండడంతో ఆహారం తినలేకపోయాడు. అటువంటి పరిస్థితిలో అతనికి ఏడు రోజుల ప్రకారం మొత్తం 56 రకాల నైవేద్యాలను తయారు చేసి సమర్పించినట్లు అప్పటి నుంచి అదే సంప్రదాయం కొనసాగిస్తున్నట్లు విశ్వాసం.